# క్రైమ్ కౌంటర్

ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం

తెలుగు దినపత్రిక

సంపుటి : 02 సంచిక : 68 శనివారం 06-12-2025 పేజీలు : 8 వెల : 5/-

Website:- https://www.crimecounter.in/



క్రైమ్ కౌంటర్ News

ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం

రిపోర్టర్లు కావలెను

తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో

- జిల్లా బ్యూరోలు
- నియోజక వర్గ ఇన్చార్జీలు

Contact No: 98497 07349


# తెలంగాణలో రికార్డ్ బ్రేక్..

## 4 రోజుల్లో రూ. 600 కోట్ల మద్యం తాగేశారు..



తెలంగాణలో మద్యం అమ్మకాలు రికార్డు స్థాయిలో జరిగాయి. డిసెంబర్ 1 నుంచి 4 వరకు నాలుగు రోజుల్లో దాదాపు రూ. 600 కోట్లకు పైగా మద్యం అమ్ముడుపోయింది. గత ఏడాదితో పోలిస్తే 107 శాతం అమ్మకాలు పెరిగాయి. కాగా, గ్రామ పంచాయతీ ఎన్నికలు, కొత్త మద్యం పాలసీ అమ్మకాలు కారణమని అధికారులు భావిస్తున్నారు. ఈ ఏడాది దసరా పండుగ సమయంలోనూ రూ. 419 కోట్లు మద్యం తాగేశారు మద్యం ప్రియులు. తెలంగాణలో మద్యం అమ్మకాలు మళ్లీ రికార్డు సృష్టించాయి. డిసెంబర్ 1 నుంచి డిసెంబర్ 4వ తేదీ వరకు భారీగా మద్యం అమ్ముడుపోయింది. నాలుగు రోజుల్లో దాదాపు రూ. 600 కోట్లు మద్యం అమ్మకాలు జరిగినట్లు ఎక్సైజ్ అధికారులు తెలిపారు. గత సంవత్సరంతో పోలిస్తే లిక్కర్ సేల్స్ 107 శాతం పెరిగినట్లు వెల్లడించారు. ఆసక్తికర విషయం ఏంటంటే.. తెలంగాణలో చలి పులి పంజా విసురుతున్నా.. బీర్ల అమ్మకాలు జోరుగా సాగాయి. చల్ల గాలిలోనూ చిల్డ్ బీర్లు తాగి ఎంజాయ్ చేస్తున్నారట తెలంగాణ మద్యం ప్రియులు. అందుకే నాలుగు రోజుల్లోనే 5.89 లక్షల కేసుల బీర్లు అమ్ముడయ్యాయని అధికారులు చెబుతున్నారు. గత ఏడాది నాలుగు రోజుల్లో 4.26 లక్షల కేసుల బీర్లు మాత్రమే అమ్ముడు కావడం గమనార్హం. తెలంగాణ వ్యాప్తంగా మద్యం సేల్స్ జోరుగా సాగుతున్నాయి. డిసెంబర్ 1వ తేదీ నుంచి 4వ తేదీ రాత్రి వరకు 578.86 కోట్ల మద్యం అమ్మకాలు జరిగాయి. 2023-2025 పాత మద్యం పాలసీ గడువు ఆదివారంతో ముగిసిన విషయం తెలిసిందే. ఈ రెండేళ్లలో మద్యం అమ్మకాలు పెరిగాయని తెలుస్తోంది. గత రెండు సంవత్సరాల్లో 724 లక్షల కేసుల లిక్కర్, 960 లక్షల కేసుల బీర్ల అమ్మకాలు జరిగాయని సమాచారం. కాగా, 2023లో మద్యం పాలసీ ప్రారంభం కాగా.. డిసెంబర్‌లో ఏకంగా రూ. 4,297 కోట్ల మద్యం అమ్మకాలు జరిగాయి. ఆ తర్వాత 2024 జనవరి నుంచి డిసెంబర్ వరకు రూ. 37,485 కోట్ల లిక్కర్ తాగేశారు మద్యం ప్రియులు. ఇక 2025లో జనవరి నుంచి నవంబరు వరకు రూ. 29,766 కోట్ల అమ్మకాలు జరిగాయని ఎక్సైజ్ గణాంకాలు చెబుతున్నాయి. తెలంగాణలో

**దసరా టైంలోనూ జోరుగా లిక్కర్ సేల్స్**

లిక్కర్ సేల్స్ రికార్డ్ సృష్టించడానికి.. కొత్త మద్యం పాలసీతో పాటు గ్రామ పంచాయతీ ఎన్నికలు కారణమని ఎక్సైజ్ అధికారులు భావిస్తున్నారు. కాగా సర్పంచ్ ఎన్నికల నేపథ్యంలో గ్రామాల్లో ఎక్కడికక్కడ దావత్‌లు జరుగుతున్నాయి. దీంతో లిక్కర్‌కు డిమాండ్ పెరిగింది. కాగా, ఇంతకుముందు దసరా సందర్భంగా కూడా తెలంగాణలో మద్యం అమ్మకాలు జోరుగా సాగాయి. గమ్మత్తైన విషయం ఏంటే.. ఈ ఏడాది దసరా పండుగకు రూ. 419 కోట్లు మద్యం తాగేశారు మద్యం ప్రియులు. ఇదిలా ఉండగా, మునుగోడు నియోజకవర్గంలో మాత్రం మద్యం షాపుల నిర్వహణపై షరతులు కొనసాగుతున్నాయి. ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి మద్యం షాపుల నిర్వహణపై తనదైన శైలిలో కొన్ని షరతులు విధించారు. అందులో భాగంగా ఊరి చివరనే మద్యం షాపులు, మధ్యాహ్నం ఒంటిగంట తర్వాతే అమ్మకాలు, పర్మిట్ రూములకు సాయంత్రం 6 గంటల తర్వాతే అనుమతిస్తున్నారు.

# ప్రచారంలో ముందుకు దూసుకొస్తున్న కాంగ్రెస్

- ప్రచారంలో ముందుకు దూసుకొస్తున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మీ తోబుట్టువు, మీ పిడమర్తి జానమ్మ .
- మీ ఆశీస్సులతో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా నన్ను ఆశీర్వదించండి. గ్రామాభివృద్ధికి తోడ్పడండి.
- పిడమర్తి జానమ్మ బిక్షం కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి.





క్రైమ్ కౌంటర్ న్యూస్ కోదాడ, గణపవరం. డిసెంబర్ 05 ( గురునాథం జిల్లా బ్యూరో) :- సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గం కోదాడ మండలం గణపవరం గ్రామంలో తరతరాల నుండి కాంగ్రెస్ పార్టీ వారి ఊపిరిగా భావిస్తూ, నిరంతరం కాంగ్రెస్ పార్టీకి సహాయ సహకారాలు అందిస్తూ, కాంగ్రెస్ పార్టీ అంటేనే పిడమర్తి వారి కుటుంబం అనే నినాదంతో కాంగ్రెస్ పార్టీలో కరుడుగట్టిన కాంగ్రెస్ వాదిగా, కాంగ్రెస్ పార్టీకి తన ప్రాణాలు సైతం లెక్కచేయకుండా కాంగ్రెస్ పార్టీ తన శ్వాసగా భావిస్తూ కాంగ్రెస్ పార్టీలోనే వివిధ హోదాలు అనుభవిస్తూ నిరంతరం కాంగ్రెస్ పార్టీకి ఎనలేని సేవ చేస్తున్న పిడమర్తి బిక్షం. వారి సతీమణి పిడమర్తి జానమ్మకు కాంగ్రెస్ పార్టీ అధిష్టానం వారి యొక్క సేవలకు అభినందించి, గణపవరం గ్రామపంచాయతీ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా ఆమోదించిగా, బడుగు, బలహీన, వర్గాల ఆశ జ్యోతి, స్నేహశీలి, మృదు సుభావి, మీ తోబుట్టువు, పిడమర్తి జానమ్మ భర్త బిక్షం అను నేను గణపవరం గ్రామ పంచాయితీ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా మీ ముందుకు వస్తున్నాను. నన్ను మీ అక్కగా, చెల్లిగా, మీ బిడ్డగా ఆశీర్వదించి గ్రామ పంచాయతీకి పంపగలరని, మన గ్రామాన్ని ఈ నియోజకవర్గంలోని అభివృద్ధి పథంలో ముందు వరుసలో ఉంచుతానని, నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజల యొక్క సమస్యలను తెలుసుకొని వారికి కావాల్సిన ఆర్థిక వనరులు సమకూర్చి ప్రతి ఒక్కరి హృదయాలలో మహోన్నతమైన స్థానాన్ని సంపాదించుకొని స్థిరస్థాయిగా నిలిచిపోతానని, నాకు మీ రుణానుబంధాన్ని తీర్చుకునే అవకాశాన్ని కలిగిస్తారని, ఈ గ్రామంలో ప్రతి ఒక్కరికి ఆర్థికంగా, సామాజికంగా, సాంఘికంగా, అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తానని, ప్రతి ఒక్కరి సలహా సూచనలు తీసుకుని ఈ గ్రామాభివృద్ధికి పాటుపడతానని, మీరందరూ భారీ మెజార్టీతో గెలిపించి గ్రామ పంచాయతీకి పంపిస్తారని నా యొక్క చేతులు జోడించి ప్రార్థించుచున్నారు.

మీ సహోదరి

పిడమర్తి జానమ్మ, బిక్షం

గణపవరం కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి.

# రెబల్ కాంగ్రెస్ అభ్యర్థి బల్గూరి స్నేహ ముమ్మర ప్రచారం.

- నన్ను మీ తోబుట్టువుగా ఆశీర్వదించండి, గ్రామ అభివృద్ధికి తోడ్పాటు అందించండి.
- బల్గురి స్నేహ, కాంగ్రెస్ పార్టీ రెబల్ అభ్యర్థి.







క్రైమ్ కౌంటర్ న్యూస్ కోదాడ, డిసెంబర్ 05 ( గురునాథం జిల్లా బ్యూరో ):- సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గం కోదాడ మండల పరిధిలోని గణపవరం గ్రామంలో కాంగ్రెస్ రెబల్ సర్పంచ్ అభ్యర్థి బల్గూరి స్నేహ ముమ్మరంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. విద్య, ఉపాధి, ఆరోగ్యం, టెక్నాలజీతో గ్రామాన్ని ప్రపంచ స్థాయికి తీసుకెళ్లే లక్ష్యంతో ఆమె ముందుకు సాగుతున్నారు. 1992-93 పదవ తరగతి బ్యాచ్ మేట్స్ ఆమెకు అండగా నిలిచారు. తమ ఖర్చులతోనే వినూత్నంగా ప్రచారం నిర్వహిస్తూ, గ్రామంలో గతంలో చేపట్టిన అనేక సేవా కార్యక్రమాలను గుర్తు చేస్తూ స్నేహ గెలుపుకు నిరంతరం కృషి చేస్తామని ధీమా వ్యక్తం చేస్తున్నారు. కులమతాలకు అతీతంగా అందరూ ఏకమై విద్యావంతురాలు, సేవా కార్యక్రమాల్లో ముందుండే స్నేహను గెలిపిస్తేనే గ్రామం అభివృద్ధి పథంలో దూసుకెళ్తుంది. అనే నమ్మకంతో కాంగ్రెస్ రెబల్ అభ్యర్థిగా బరిలో నిలిపామని యువత ఉత్సాహంగా చెబుతోంది. ఊరు మార్పే మా దేయం. మీ వెంట మేముంటాం, మీరు నడవండి" అంటూ యువకులు నినాదాలు ఇస్తూ ప్రచారంలో పాల్గొంటున్నారు. గ్రామంలో 450 సంవత్సరాల చరిత్ర కలిగిన శ్రీ వరవర రంగనాయకస్వామి దేవాలయం (దక్షిణ భారతంలోనే అతిపెద్ద దేవాలయాల్లో ఒకటి)కి ముఖద్వారం నిర్మాణం కోసం, మరియు ఈ 10వ తరగతి బ్యాచ్ ఇప్పటికే 14 లక్షల రూపాయలు సేకరించి పనులు ప్రారంభించిన విషయం గ్రామస్థులను ఆకట్టుకుంటోంది. రెబల్ అభ్యర్థి బల్గూరి స్నేహ మాట్లాడుతూ, నన్ను కాంగ్రెస్ రెబల్ అభ్యర్థిగా బలపరచి, కులమతాలకు అతీతంగా గెలుపుకోసం కృషి చేస్తున్న ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక ధన్యవాదాలు. గత 11 సంవత్సరాలుగా ఆస్క్ ఇన్స్టిట్యూట్ ద్వారా ఎలాంటి రుసుము ఆశించకుండా పాలిటెక్నిక్, టి ఎస్ ఆర్ జి ఈ సి ఈ టి. ఉచిత కోచింగ్ అందించి, పేద-మధ్యతరగతి విద్యార్థులకు స్టేట్ ర్యాంకులు సాధించేలా చేశాను. నన్ను గెలిపిస్తే ప్రభుత్వ పాఠశాలల్లో డిజిటల్ విద్య, కోడింగ్ (సింం, పైథాన్), మిషన్ లెర్నింగ్ టెక్నాలజీ క్లాసులు ఆఫ్‌లైన్ ం ఆన్‌లైన్‌లో ఉచితంగాస్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లు, విద్య, ఉపాధి, ఆరోగ్యం, టెక్నాలజీతో గణపవరం గ్రామాన్ని దేశానికే ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతాను. నన్ను ఆశీర్వదించి గెలిపించండి అని ఇంటింటా ప్రచారంలో ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సానికొమ్ము తరుణ్ కుమార్ రెడ్డి, శాంకురి గురవయ్య, గాయం కరుణాకర్ రెడ్డి, పొశం కృష్ణయ్య, అంచురి చెన్నారెడ్డి, అమరబోయిన లక్ష్మయ్య, దనమూర్తి, జానీ పాషా, శ్రీనివాస చారి, ముసిని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. గ్రామంలో మొత్తం 3600 మంది ఓటర్లు, 12 వార్డు మెంబర్లతో కూడిన సర్పంచ్ ఎన్నికల్లో ఈసారి మార్పు ఖాయం అన్నట్టు యువత ఉత్సాహం స్పష్టంగా కనిపిస్తోంది.

# వచ్చేది మన ప్రభుత్వమే



బీఆర్ఎస్ అధినేత కేసీఆర్.. గజ్వేల్ నియోజకవర్గంలోని ఎర్రవెల్లి, నర్సన్నపేట నూతన సర్పంచులు, వార్డు మెంబర్లతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. 'మనకు అన్ని కాలాలు అనుకూలంగా ఉండవు. కొన్నిసార్లు కష్టాలు వస్తాయి. వాటికి వెరవకూడదు. తిరిగి మన ప్రభుత్వమే వస్తుంది' అని కేసీఆర్ ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణ పల్లెలకు మంచి రోజులు వస్తాయని, అప్పటివరకు ప్రజలు అధైర్య పడొద్దని సూచించారు. ఎవరో ఏదో చేస్తారని ఆశలు పెట్టుకుని ఆగం కావొద్దని గ్రామస్తులకు పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పార్టీ శ్రేణులు.. ప్రజలలో ఆత్మవిశ్వాసాన్ని నింపే దిశగా కీలక వ్యాఖ్యలు చేశారు. తాము అధికారం కోల్పోయిన ప్రస్తుత కష్టకాలంలో ప్రజలు నిరాశ చెందవద్దని.. 'తిరిగి మన ప్రభుత్వమే వస్తుంది' అని ధీమా వ్యక్తం చేశారు. గజ్వేల్ నియోజకవర్గ పరిధిలోని ముఖ్య గ్రామాలైన ఎర్రవెల్లి, నర్సన్నపేట గ్రామాలకు చెందిన నూతన సర్పంచులు, వార్డు మెంబర్లు శుక్రవారం కేసీఆర్‌ను ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు. గ్రామస్థులందరినీ తన నివాసానికి సాదరంగా ఆహ్వానించిన కేసీఆర్, గ్రామస్తుల సమష్టి మద్దతుతో ఎన్నికైన సర్పంచులను శాలువాతో సత్కరించి.. మిఠాయిలు పంచి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన ఎర్రవెల్లి ఫామ్ హౌస్‌లో వారితో సమావేశమై, ప్రజల యోగక్షేమాలు, గ్రామాల్లో వాతావరణం, మౌలిక వసతుల అందుబాటు, పండుతున్న పంటల పరిస్థితి గురించి పేరు పేరునా అడిగి తెలుసుకున్నారు. గ్రామస్తులు తమ మాటల్లో.. గత పదేండ్ల బీఆర్ఎస్ పాలన తమ పల్లెలకు సువర్ణ యుగం అని అభివర్ణించారు. ఆనాడు విద్యుత్, సాగునీరు, పల్లె ప్రగతికి క్రమం తప్పకుండా విడుదలైన నిధులు, దళిత, గిరిజన, బహుజన, మహిళా వర్గాలకు అందించిన ఆర్థిక సహాయాన్ని, కులా వృత్తులకు ఇచ్చిన ప్రోత్సాహాన్ని గుర్తు చేసుకున్నారు. నేడు కాంగ్రెస్ ప్రభుత్వంలో అన్ని వర్గాల ప్రజలు అరిగోస పడుతున్నారని.. గ్రామాలకు మునుపటి కళ తిరిగి రావాలంటే మళ్లీ కేసీఆర్ ముఖ్యమంత్రిగా రావాల్సిందేనని ఒక గ్రామస్తుడు ఆవేదన వ్యక్తం చేశారు. 'పోగొట్టుకున్నాకనే మీ విలువ అర్థమైంది సార్' అని వ్యాఖ్యానించడంతో అక్కడ నవ్వులు విరిశాయి. 'మనకు అన్ని కాలాలు అనుకూలంగా ఉండవు. కొన్ని కొన్ని సమయాల్లో కష్టాలు వస్తాయి. వాటికి వెరవకూడదు' అని హితబోధ చేశారు. 'ఎవరో ఏదో చేస్తారని, ఏదో ఇస్తారని ఆశలు పెట్టుకొని ఆగం కావద్దు' అని కాంగ్రెస్ పాలనపై పరోక్షంగా వ్యాఖ్యానించారు. తెలంగాణ పల్లెలకు తిరిగి మంచి రోజులు వస్తాయని.. అప్పటి వరకు ప్రజలు అధైర్య పడవద్దని సూచించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం అందించిన స్ఫూర్తితో ప్రజలు గంగదేవిపల్లి లాంటి స్వయం సహాయక గ్రామాలను ఆదర్శంగా తీసుకోవాలని.. కమిటీలు వేసుకుని, పల్లెలను సామాజిక ఆర్థిక స్వయం సమృద్ధి కేంద్రాలుగా తీర్చిదిద్దుకోవాలని కేసీఆర్ పిలుపునిచ్చారు. ప్రొఫెసర్ యూనిస్, అన్నా హజారే వంటి దార్శనికుల కృషిని గుర్తుచేసి, గ్రామ స్వయం పాలనపై దృష్టి పెట్టాలని సూచించారు.

# ఏకంగా రూ.4.05 కోట్లను తీసుకెళ్తుండగా..



బోయిన్‌పల్లి పోలీసులు హవాలా ముఠాను చాకచక్యంగా పట్టుకున్నారు. కారులోని డిక్కీ, టైర్లు, సీట్లలో రహస్యంగా దాచిన రూ. 4.05 కోట్ల నగదును స్వాధీనం చేసుకున్నారు. పోలీసులను గమనించిన నిందితులు కారుతో పారిపోవడానికి ప్రయత్నించగా.. పోలీసులు దాదాపు 15 కిలోమీటర్లు ఛేజ్ చేసి, మహబూబ్‌నగర్ జిల్లా అడక్కల్ వద్ద పట్టుకున్నారు. నిందితులు గుజరాత్ నుంచి బెంగళూరుకు డబ్బు తరలిస్తున్నట్లు గుర్తించారు. ప్రకాశ్ ప్రజాపతి, ప్రజ్ఞేష్ కీర్తిభాయ్ ప్రజాపతి అనే ఇద్దరు నిందితులను అరెస్ట్ చేశారు. హైదరాబాద్ జంట నగరమైన సికింద్రాబాద్ పరిధిలో బోయిన్‌పల్లి పోలీసులు భారీగా హవాలా నగదును స్వాధీనం చేసుకున్నారు. సినిమా తరహాలో పోలీసులకు అనుమానం రాకుండా.. కారులోని రహస్య ప్రదేశాల్లో డబ్బును దాచి తరలిస్తున్న ముఠాను పోలీసులు చాకచక్యంగా పట్టుకున్నారు. డబ్బును తరలించే విధానం చూస్తే.. అచ్చం పుష్ప సినిమాలోని అల్లు అర్జున్ ఎర్రచందనాన్ని తప్పించినట్లు ఉంది. నార్త్ జోన్ డీసీపీ రేష్మి పెరుమాళ్ తెలిపిన వివరాల ప్రకారం.. ఈ హవాలా ముఠా కారులో నగదును తరలిస్తున్నట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా పోలీసులకు సమాచారం అందింది. నిందితులు కారు డిక్కీ (ట్రంక్), టైర్లు, బానెట్, సీట్ల లోపల కరెన్సీ నోట్ల కట్టలను కనిపించకుండా దాచిపెట్టి

# ఏకంగా రూ.4.05 కోట్లను తీసుకెళ్తుండగా..



బోయిన్‌పల్లి పోలీసులు హవాలా ముఠాను చాకచక్యంగా పట్టుకున్నారు. కారులోని డిక్కీ, టైర్లు, సీట్లలో రహస్యంగా దాచిన రూ. 4.05 కోట్ల నగదును స్వాధీనం చేసుకున్నారు. పోలీసులను గమనించిన నిందితులు కారుతో పారిపోవడానికి ప్రయత్నించగా.. పోలీసులు దాదాపు 15 కిలోమీటర్లు ఛేజ్ చేసి, మహబూబ్‌నగర్ జిల్లా అడక్కల్ వద్ద పట్టుకున్నారు. నిందితులు గుజరాత్ నుంచి బెంగళూరుకు డబ్బు తరలిస్తున్నట్లు గుర్తించారు. ప్రకాశ్ ప్రజాపతి, ప్రజ్ఞేష్ కీర్తిభాయ్ ప్రజాపతి అనే ఇద్దరు నిందితులను అరెస్ట్ చేశారు. హైదరాబాద్ జంట నగరమైన సికింద్రాబాద్ పరిధిలో బోయిన్‌పల్లి పోలీసులు భారీగా హవాలా నగదును స్వాధీనం చేసుకున్నారు. సినిమా తరహాలో పోలీసులకు అనుమానం రాకుండా.. కారులోని రహస్య ప్రదేశాల్లో డబ్బును దాచి తరలిస్తున్న ముఠాను పోలీసులు చాకచక్యంగా పట్టుకున్నారు. డబ్బును తరలించే విధానం చూస్తే.. అచ్చం పుష్ప సినిమాలోని అల్లు అర్జున్ ఎర్రచందనాన్ని తప్పించినట్లు ఉంది. నార్త్ జోన్ డీసీపీ రేష్మి పెరుమాళ్ తెలిపిన వివరాల ప్రకారం.. ఈ హవాలా ముఠా కారులో నగదును తరలిస్తున్నట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా పోలీసులకు సమాచారం అందింది. నిందితులు కారు డిక్కీ (ట్రంక్), టైర్లు, బానెట్, సీట్ల లోపల కరెన్సీ నోట్ల కట్టలను కనిపించకుండా దాచిపెట్టి తరలిస్తున్నారు. గతేడాది బోయిన్‌పల్లి పోలీస్ స్టేషన్ (పి స్) పరిధిలో నమోదైన ఒక చీటింగ్ కేసులో నిందితుడిపై పోలీసులు సంవత్సరంగా నిఘా ఉంచారు. రూ. 50 లక్షలు క్యాష్ తీసుకుని రూ. 60 లక్షలు ఆర్టీజీఎస్ (ర్ ట్ జి స్) చేస్తామని మోసం చేసిన కేసులో నిందితుడిని పోలీసులు ట్రాక్ చేశారు. నిందితులు హైదరాబాద్‌కు వస్తున్నట్లు గుర్తించిన పోలీసులు తనిఖీలు చేపట్టారు. పోలీసులను గమనించిన ముఠా కారుతో వేగంగా తప్పించుకోవడానికి ప్రయత్నించింది. బోయిన్‌పల్లి పోలీసులు కారును దాదాపు 15 కిలోమీటర్లు ఛేజ్ చేశారు. శామీర్‌పేట్ ఓఆర్‌ఆర్ (ఓ ర్ ర్) నుంచి మహబూబ్‌నగర్ జిల్లా వరకు వెంబడించారు. చివరికి మహబూబ్‌నగర్ జిల్లా అడక్కల్ పోలీసుల సహాయంతో హవాలా డబ్బు తరలిస్తున్న కారును, అందులోని నిందితులను పట్టుకున్నారు. కారును మొత్తం తెరిపించి.. రహస్య భాగాల నుంచి రూ. 4 కోట్ల 5 లక్షల (రూ. 4.05 కోట్లు) హవాలా డబ్బును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు ఇద్దరు నిందితులను అరెస్ట్ చేశారు. వారి వివరాలు ఇలా ఉన్నాయి. ప్రకాశ్ ప్రజాపతి (30), ప్రజ్ఞేష్ కీర్తిభాయ్ ప్రజాపతి (28). స్వాధీనం చేసుకున్న డబ్బును నిందితులు గుజరాత్ నుంచి హైదరాబాద్ మీదుగా బెంగళూ-రుకు తరలిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. స్వాధీనం చేసుకున్న నగదు ఎవరిది, ఈ హవాలా దందా వెనుక ఎవరెవరు ఉన్నారనే దానిపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. అదుపులోకి తీసుకున్న నిందితులను విచారించి పూర్తి వివరాలు సేకరించనున్నారు.

# డ్వాక్రా గ్రూపులతో సంబంధం లేదు..




వరంగల్ జిల్లా నర్సంపేటలో జరిగిన సభలో సీఎం రేవంత్ రెడ్డి సంక్షేమ కార్యక్రమాలపై మాట్లాడారు. రాష్ట్రంలో 1.10 కోట్ల రేషన్ కార్డుల ద్వారా 3.10 కోట్ల మంది లబ్ధిదారులకు సన్నబియ్యం అందిస్తున్నామని తెలిపారు. త్వరలో కొత్తగా రేషన్ కార్డుల్లో చేర్పులు, మార్పులకు అవకాశం కల్పిస్తామని ప్రకటించారు. ముఖ్యంగా.. 18 ఏళ్లు నిండి.. రేషన్ కార్డులు ఉన్న మహిళలందరికీ ప్రభుత్వం చీరలను పంపిణీ చేయనుందన్నారు. దీంతో పాటు.. సన్న వడ్లకు క్వింటాలుకు రూ. 500 బోనస్ ఇస్తున్నట్లు సీఎం వెల్లడించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేద, మధ్యతరగతి ప్రజల సంక్షేమాన్ని లక్ష్యంగా పెట్టుకుని కీలక నిర్ణయాలు తీసుకుంటోంది. దీనిలో భాగంగా.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదలకు రేషన్ కార్డుల జారీ.. అలాగే 18 ఏళ్లు నిండిన మహిళలకు చీరల పంపిణీపై దృష్టి సారించారు. 'ప్రజా పాలన విజయోత్సవాల'లో భాగంగా వరంగల్ జిల్లా నర్సంపేటలో జరిగిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రసంగించారు. ఈ సందర్భంగా సంక్షేమ కార్యక్రమాలపై కీలక ప్రకటనలు చేశారు. రాష్ట్రంలో మొత్తం 1.10 కోట్ల రేషన్ కార్డుల ద్వారా దాదాపు 3.10 కోట్ల మంది లబ్ధిదారులకు ప్రభుత్వం సన్నబియ్యం అందిస్తోందని ముఖ్యమంత్రి తెలిపారు. దీని ద్వారా పేదల ఆకలిని తీరుస్తున్నామని స్పష్టం చేశారు. గత ప్రభుత్వం పదేళ్ల కాలంలో ఒక్క కొత్త రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని రేవంత్ రెడ్డి విమర్శించారు. అయితే తమ ప్రభుత్వం కొత్తగా రేషన్ కార్డుల్లో చేర్పులు, మార్పులకు అవకాశం కల్పించి.. అర్హులందరికీ రేషన్ కార్డులు అందించే ప్రక్రియను ప్రారంభించింది. రాష్ట్రంలో 18 ఏళ్లు నిండి.. రేషన్ కార్డులు ఉన్న ప్రతీ మహిళకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేస్తుందన్నారు. ఇప్పటికే చాలా వరకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు. వీరిలో డ్వాక్రా గ్రూపుతో సంబంధం లేకుండా ఆధార్ కార్డు ఉంటే చీరలను పంపిణీ చేశారు. ఇక నుంచి ఈ విధంగానే పంపిణీ చేయనున్నారు. ఆధార్ కార్డు లేని వారికి రేషన్ కార్డు ఉంటే సరిపోతుందన్నారు. ప్రస్తుతం ఎన్నికల కోడ్ కారణంగా తాత్కాలికంగా వాయిదా పడిందని.. ఎన్నికల ముగిసిన వెంటనే పంపిణీ చేస్తామన్నారు. ఇక పట్టణ ప్రాంతాల్లో మార్చి 1వ తేదీ నుంచి ఇందిరమ్మ చీరలను పంచుతామన్నారు. ఇదిలా ఉండగా.. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రైతుబంధు బంద్ అవుతుందని గత ప్రభుత్వం దుష్ప్రచారం చేసిందని సీఎం గుర్తు చేశారు. అయితే.. తమ ప్రభుత్వం గత సీజన్‌లో 9 రోజుల్లోనే రూ. 9 వేల కోట్లను 'రైతు భరోసా' కింద రైతులకు అందించింది. వరి సాగును ప్రోత్సహిస్తూ.. రైతులు పండించిన చివరి గింజ వరకు కొంటామని హామీ ఇచ్చారు. సన్న వడ్లు పండించిన రైతులకు క్వింటాలుకు రూ. 500 చొప్పున బోనస్ ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని రేవంత్ రెడ్డి తెలిపారు. వ్యవసాయానికి ఉచిత విద్యుత్‌పై పేటెంట్ హక్కు కాంగ్రెస్ పార్టీకి మాత్రమే ఉందని.. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక రాష్ట్రాన్ని దోచుకున్న వారి పవర్ మాత్రమే కట్ అయిందని సీఎం విమర్శించారు. వరంగల్ జిల్లా అభివృద్ధి కోసం రూ. 532 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. వరంగల్‌కు విమానాశ్రయం సాధిస్తామని హామీ ఇచ్చారు. గత పదేళ్లలో ఒక్క కొత్త ఎయిర్‌పోర్టును కూడా సాధించలేకపోయారని మాజీ ముఖ్యమంత్రిని విమర్శించారు.

# రూ.1.40 కోట్లతో కొత్త రోడ్లకు శంకుస్థాపన..




ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్.. హిమాయత్‌నగర్‌లో రూ. 1.40 కోట్లతో డ్రైనేజీ, రోడ్ల పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా.. తనపై ఉన్న అనర్హత వేటు అంశంపై స్పందిస్తూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశిస్తే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసేందుకు తాను సిద్ధంగా ఉన్నానని ప్రకటించారు. తనకు ఎన్నికలు కొత్త కాదని, ఇప్పటికే 11 సార్లు పోరాడిన అనుభవం ఉందని తెలిపారు. రేవంత్ రెడ్డి మరో పదేళ్లు సీఎంగా ఉంటేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని.. గ్లోబల్ సమ్మిట్‌ను ప్రభుత్వం విజయవంతం చేస్తుందని దానం నాగేందర్ విశ్వాసం వ్యక్తం చేశారు. వర్షాకాలంలో హిమాయత్‌నగర్, నారాయణగూడ వంటి ప్రాంతాల్లో మురుగునీరు రోడ్లపైకి చేరి, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు.. ఈ నిధులను ప్రధానంగా డ్రైనేజీ వ్యవస్థ ఆధునీకరణ, కొత్త రోడ్ల నిర్మాణానికి వినియోగించనున్నారు. రూ. 1.40 కోట్ల నిధులతో కొత్తగా రోడ్లు వేయడం, పాత డ్రైనేజీ వ్యవస్థ స్థానంలో మరింత సామర్థ్యం ఉన్న కొత్త పైప్‌లైన్లను ఏర్పాటు చేయడం జరుగుతుంది. ఈ పనుల ద్వారా ప్రజల ఆరోగ్య ప్రమాణాలు మెరుగుపడటంతో పాటు.. రోడ్లు మెరుగవడం వల్ల ట్రాఫిక్ ఇబ్బందులు కూడా తగ్గుతాయని ఎమ్మెల్యే దానం నాగేందర్ తెలిపారు. ప్రజలకు ఇచ్చిన హామీల అమలుకు తాను కట్టుబడి ఉన్నానని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దానం నాగేందర్ మాట్లాడుతూ.. నియోజకవర్గ ప్రజలకు సేవ చేయడమే తన ప్రథమ కర్తవ్యమని ఉద్ఘాటించారు. రాజకీయ అంశాల గురించి మాట్లాడుతూ.. ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసే అంశంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశిస్తే.. తాను సిద్ధంగా ఉన్నానని పరోక్షంగా తెలిపారు. తనకు ఎన్నికల పోరాటం కొత్త కాదని, గతంలో 11 సార్లు తాను ఎన్నికల్లో పోటీ చేసిన అనుభవం ఉందని గుర్తు చేశారు. ప్రస్తుతం తన పూర్తి దృష్టి నియోజకవర్గ అభివృద్ధిపైనే ఉందని.. ప్రజల సమస్యలను పరిష్కరించడానికే ప్రాధాన్యత ఇస్తున్నానని ఆయన స్పష్టం చేశారు. ప్రజలకు మెరుగైన జీవన ప్రమాణాలను అందించడమే తన ధ్యేయమన్నారు.

# హైదరాబాద్‌కు పొంచి ఉన్న ముప్పు..




ఢిల్లీని వాయు కాలుష్యం వణికిస్తున్న సంగతి తెలిసిందే. ఇప్పుడు గాలి కాలుష్యం హైదరాబాద్‌ను కూడా కలవరపెడుతోంది. హైదరాబాద్‌లో గాలి నాణ్యత తగ్గుతోంది. ఈ ఏడాది జనవరి నుంచి డిసెంబర్ వరకు 110 రోజులు గాలి నాణ్యత పూర్ కేటిగిరీలో ఉంది. నిర్మాణ పనులు, వాహనాల రద్దీ, పరిశ్రమల ఉద్గారాలు వాయు కాలుష్యానికి కారణమవుతున్నాయి. హైదరాబాద్‌లో స్వచ్ఛమైన గాలి కరువవుతున్న నేపథ్యంలో.. ఢిల్లీ వంటి పరిస్థితి రాకముందే కాలుష్య కట్టడిపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. దేశ రాజధాని ఢిల్లీ కాలుష్య కోరల్లో చిక్కుకుని ఉక్కిరిబిక్కిరి అవుతున్న సంగతి తెలిసిందే. శీతాకాలంలో పరిస్థితి మరింత దిగజారుతోంది. ప్రపంచంలోకెల్లా అత్యంత దారుణమైన వాయు నాణ్యత కలిగిన నగరంగా ఢిల్లీ ఉంది. పరిస్థితి చేజారాక ఎన్ని ప్రయత్నాలు చేసినా ఫలితాలు రావడం లేదు. ఢిల్లీలో క్లౌడ్ సీడింగ్ ద్వారా కృత్రిమ వర్షం కురిపించి, కాలుష్య తీవ్రతను తగ్గించేందుకు చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. ఇప్పుడు హైదరాబాద్‌లో కూడా వాయు నాణ్యతపై ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. నగరంలో స్వచ్ఛమైన గాలి దొరకడం కష్టంగానే మారుతోందని నివేదికలు చెబుతున్నాయి. ఈ ఏడాది జనవరి నుంచి డిసెంబరు వరకు హైదరాబాద్ ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ (ఏక్యూఐ).. ఒక్క రోజు కూడా నాణ్యమైన గాలి (గుడ్ ఎయిర్) లేదని నివేదికలు చెబుతున్నాయి. గడిచిన నాలుగేళ్లలో డిసెంబరు నెల వాయు కాలుష్యం (ఏక్యూఐ) పరిశీలిస్తే.. ఈ ఏడాది డిసెంబర్‌లో అత్యధిక స్థాయిలో నమోదు అవుతోంది. ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ) ప్రమాణాల ప్రకారం ఏక్యూఐ 50 లోపు ఉంటే స్వచ్ఛమైన గాలిగా పేర్కొంటారు. అయితే హైదరాబాద్‌లో 2025 జనవరి నుంచి గడచిన 337 రోజుల్లో.. 203 రోజులు సాధారణ స్థాయిలో ఉండగా.. 110 రోజులు పూర్ ఏక్యూఐ నమోదు అయింది. ఇక 23 రోజులు అన్‌హెల్తీగా గాలి నాణ్యతను పేర్కొన్నారు. 2022 నుంచి డిసెంబరు నెల వాయు నాణ్యత సూచీ పరిశీలిస్తే.. ఈ ఏడాది 185గా ఉంది. హైదరాబాద్‌లోని ఫైనాన్సియల్ డిస్ట్రిక్ట్‌లో బుధవారం ఏక్యూఐ 253గా నమోదు అయింది. అదే సమయంలో అమీన్‌పూర్‌లో 201గా ఉంది. ఈ నేపథ్యంలో హైదరాబాద్ కూడా ఢిల్లీ వైపు అడుగులు వేస్తోందని నగర ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం స్పందించి హైదరాబాద్‌లో వాయు నాణ్యత మెరుగు పడేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు. దుమ్ము గాలిలోకి లేవడం.. హైదరాబాద్‌లో గాలి నాణ్యత పడిపోవడానికి ప్రధాన కారణం. వేగంగా అభివృద్ధి చెందుతున్న హైదరాబాద్‌లో అధికంగా నిర్మాణాలు జరుగుతున్నాయి. దీంతో నిర్మాణ ప్రదేశాలలో మట్టిని తవ్వడం, భవనాలు కూల్చడం, సిమెంట్, ఇసుక తరలించడం వంటి కారణాలతో ధూళి కణాలు పైకి లేస్తున్నాయి. దీంతో పాటు రోడ్లపై ఎక్కడికక్కడే మట్టి పేరుకుపోయి ఉండటం పరిస్థితిని మరింత దిగజారుస్తోంది. వాహనం వెళ్లిన ప్రతిసారి ధూళి కణాలు గాల్లోకి లేస్తున్నాయి. వీటికి తోడు భారీ పరిశ్రమల నుంచి విడుదలయ్యే ఉద్గారాల వల్ల వాయు నాణ్యత పడిపోతోంది. అయితే వాయు కాలుష్యాన్ని అరికట్టడంలో ప్రభుత్వం సరైన విధానాలు అనుసరించడం లేదనే వాదన ఉంది. వాయు కాలుష్యాన్ని ఒక నగరానికి పరిమితం చేసి చర్యలు చేపట్టడం సరికాదని.. ఒక ప్రాంతం మొత్తంగా చర్యలు తీసుకోవాలంటున్నారు. ఢిల్లీలా పరిస్థితి చేజారకముందే ప్రభుత్వం మేల్కొని కాలుష్య కట్టడికి కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# పెళ్ళైన నాలుగు రోజులకే సెట్స్‌లో అడుగుపెట్టిన సమంత..



ఇటీవలే రాజ్ నిడిమోరుతో వివాహ బంధంలో అడుగుపెట్టిన సమంత రూత్ ప్రభు.. పెళ్లైన నాలుగు రోజులకే సెట్స్ అడుగుపెట్టింది. తన బ్యానర్ లో స్వీయ నిర్మాణంలో తెరకెక్కుతున్న 'మా ఇంటి బంగారం' సినిమాపై ఫోకస్ పెట్టింది. క్రైమ్ థ్రిల్లర్ గా వస్తున్న ఈ సినిమాపై అప్పుడే అంచనాలు పెరిగిపోయాయి. ఈ చిత్రానికి నందిని రెడ్డి దర్శకత్వం వహిస్తున్నారు. సమంత భర్త రాజ్ నిడిమోరు ఈ సినిమాకి కో-ప్రొడ్యూసర్ గా వ్యవహరిస్తున్నాడు. సమంత రూత్ ప్రభు ఇటీవలే దర్శకుడు రాజ్ నిడిమోరుతో కలిసి వివాహ బంధంలో అడుగుపెట్టిన సంగతి తెలిసిందే. డిసెంబర్ 1వ తేదీల తెల్లారుజామున వీరి వివాహం జరిగింది. కొత్త జీవితం ప్రారంభించిన సామ్.. కొన్ని రోజులు సినిమా షూటింగులకు బ్రేక్ తీసుకుంటుందని అభిమానులు భావించారు. అయితే సమంత పెళ్లైన నాలుగు రోజులకే సెట్స్ లో అడుగుపెట్టింది. ఈ విషయాన్ని డైరెక్టర్ నందిని రెడ్డి సోషల్ మీడియాలో వెల్లడించింది. సమంత స్వీయ నిర్మాణంలో ప్రస్తుతం 'మా ఇంటి బంగారం' అనే సినిమా రూపొందుతున్న సంగతి తెలిసిందే. నందిని రెడ్డి దర్శకత్వంలో ఈ చిత్రం తెరకెక్కుతోంది. ఇందులో సామ్ తో పాటుగా గుల్షన్ దేవయ్య, దిగంత్ ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. నటి గౌతమి, మంజుషా కీలక పాత్రల్లో నటిస్తున్నారు. దసరా పండక్కి ఈ సినిమాని పూజా కార్యక్రమాలతో లాంఛనంగా ప్రారంభించారు. తాజాగా సామ్ తిరిగి షూటింగ్‌లో జాయిన్ అయినట్లు నందిని రెడ్డి ఇన్స్టాగ్రామ్ లో పోస్ట్ పెట్టింది. ఒక ఫొటోని షేర్ చేసింది. ఇంతకుముందు మహానటి కీర్తి సురేష్ కూడా ఇలానే కాళ్ల పారాణి ఆరకముందే సినిమా పనుల్లో బిజీ అయింది. మోడ్రన్ డ్రెస్సులు, మెడలో పసుపు తాడుతో 'బేబీ జాన్' మూవీ ప్రమోషన్స్‌లో పాల్గొంది. ఇప్పుడు సమంత సైతం పెళ్లి చేసుకున్న కొన్ని రోజులకే షూటింగ్ లో అడుగుపెట్టింది. తన బ్యానర్ లో రూపొందుతున్న 'మా ఇంటి బంగారం' సినిమాని వీలైనంత త్వరగా పూర్తి చేయాలనే టార్గెట్ పెట్టుకున్నట్లు అర్థమవుతోంది. ప్రస్తుతం సామ్ – గుల్షన్ దేవయ్య పాల్గొనే కొన్ని కీలక సన్నివేశాలు షూట్ చేస్తున్నట్లు సమాచారం. ట్రాలాలా మూవింగ్ పిక్చర్స్ అనే నిర్మాణ సంస్థ ప్రారంభించి సమంత.. తొలి ప్రయత్నంగా 'శుభం' అనే చిత్రాన్ని నిర్మించింది. ఈ ప్రాజెక్ట్ లో రాజ్ నిడిమోరు కూడా భాగం పంచుకున్నాడు. ఇప్పుడు అదే బ్యానర్ లో ప్రొడక్షన్ నెం.2గా 'మా ఇంటి బంగారం' చిత్రం తెరకెక్కుతోంది. దీనికి రాజ్ కో-ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తున్నాడు. 'ఓ బేబి' వంటి బ్లాక్ బస్టర్ తర్వాత సమంత, నందినీ రెడ్డి కలిసి చేస్తున్న ఈ సినిమాపై ప్రేక్షకుల్లో ఆసక్తి ఏర్పడింది. 1980ల నేపథ్యంలో సాగే క్రైమ్ థ్రిల్లర్ కథతో గ్రిప్పింగ్ యాక్షన్ డ్రామాగా 'మా ఇంటి బంగారం' రూపొందుతోందని ప్రచారం జరుగుతోంది. ఈ చిత్రానికి సీతా మీనన్, వసంత్ మరిన్‌గంటి కథ, స్క్రీన్‌ప్లే అందిస్తున్నారు. ఓం ప్రకాష్ సినిమాటోగ్రఫీ నిర్వహిస్తుండగా.. సంతోష్ నారాయణన్ సంగీతం సమకూరుస్తున్నారు. ధర్మేంద్ర కాకరాల ఎడిటర్‌గా వర్క్ చేస్తున్నారు. ఇప్పటికే రిలీజైన సమంత ఫస్ట్ లుక్ పోస్టర్ ఆకట్టుకుంది.



Owned by Katikala Vara Prasad,Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006. Published by Banka Indira . at D.no. 465 Le out no2. Dodleru Road. Ysr jaganannna colony. Krosuru.Guntur AP. 522410. Editor. Katikala Vara Prasad.RNI APTEL/2015/62250. Ph:9849707349 email:kvp6858@gmail.com